18 సూర్య వ వసంతంలోకి ...
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 24 ఆగస్టు 2024 పేజీలు : 10

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే కేంద్రంగా కొందుర్గు మారాలి



## షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 23 ) : మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకు మినిస్టేడియం ఉపయోగపడితే సమీకృత గురుకులాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రంగా కొందుర్గు ప్రాంతం మారనుందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. మిగతా 2లో

## పీరంపల్లిలో అసలు

# ఏం జరుగుతుంది?



- ప్రజల అస్వస్థతకు కల్తీకల్లు కారణమా....? కలుషిత నీరు కారణమా..?
- ఎటు తేల్చుకోలేకపోతున్న అధికారులు
- ఆందోళన చెందుతున్న ప్రజలు
- ఇప్పటికే ఒకరి మృతి,మరో ఇద్దరి పరిస్థితి విషమం
- ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న మరి కొంతమంది బాధితులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఆగస్టు23):
వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం పీరంపల్లి గ్రామంలో గత మూడు నాలుగు రోజులుగా ఏం జరుగుతుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పీరంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది గత మూడు రోజుల క్రితం సాయంత్రం కాలంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. వాళ్ళకి ఏం జరిగిందో తెలియక గ్రామస్తులు, వారి కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురైన వారిని హుటాహుటిన వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి,పలు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. వికారాబాద్ హాస్పిటల్స్‌లో కొంతమందికి వైద్య సేవలు అందిస్తూ మరి కొంతమందిని మెరుగైన చికిత్స కోసం నగరంలోని హాస్పిటల్స్ కు పంపారు. పీరంపల్లిలో అస్వస్థతకు గురైన వారు కల్తీ కల్లు తాగి అనారోగ్యానికి గురైనట్లు అదే రోజు గ్రామస్థులు తెలిపారు.ఆ రోజు గ్రామంలో అస్వస్థతకు గురైన వారి సంఖ్య 8 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 40 వరకు పెరిగినట్లు తెలుస్తుంది. మిగతా 3లో

# విప్లవాత్మక నిర్ణయాలతో రియల్ రంగానికి ప్రభుత్వం అండ

## క్రెడాయి హైదరాబాద్ ప్రాపర్టీ షోని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు






మేడిపల్లి,మేజర్‌న్యూస్(ఆగస్ట్ 23):విప్లవాత్మక నిర్ణయాలతో రియల్ రంగానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం క్రెడాయి హైదరాబాద్"వారి అధ్వర్యంలో నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద మైదానం లో అగస్ట్ 23,24,25 తేదీలలో 3రోజుల పాటు జరగనున్న ప్రాపర్టీ షో ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డిరంగారెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..... కొనుగోలుదారులకి ప్రాపర్టీ షో ద్వారా ఎంతో మేలు జరుగడమే కాకుండా,ఒకే వేదికపై పలు రకాల ప్రాపర్టీస్ అందుబాటులో ఉండటంతో కస్టమర్స్ కి సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని కోరారు.

# వృత్తి విద్యా కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు...

- సెట్విన్ లో శిక్షణ పొందిన సుమారు 300 మంది విద్యార్థులకు పరీక్షలు...
- వచ్చే మంగళవారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం
- పీర్జాదిగూడ సెట్విన్ ఇంచార్జ్ వనజ వెల్లడి



మేడిపల్లి,మేజర్‌న్యూస్(ఆగస్ట్ 23):వృత్తి విద్యా కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సెట్విన్ సెంటర్ లో హైదరాబాద్ నగరంలోని వివిధ సెట్విన్ కేంద్రాలలో మిగతా 3లో

# జల్ పల్లిలో అధికారులు ఉన్నారా లేరా?

- ఉంటే తమ సమస్యలను ఎందుకు పట్టించుకోరు
- గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న జల్ పల్లి గ్రామం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):
జల్ పల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులు ఉన్నారా లేరా అని ప్రశ్నిస్తున్నారు జల్ పల్లి గ్రామ ప్రజలు. ఉంటే తమ సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామంటున్నారు అక్కడి జనం.జల్ పల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ నీటితో అల్లాడుతుంటే కనీస మరమ్మత్తులు కూడా చేయలేని పరిస్థితిలో మున్సిపల్ కమిషనర్,అధికారులు,వార్డు కౌన్సిలర్ ఉన్నారని గోసపడుతున్నారు.అసలు మున్సి పాలిటీ అధికారులు సమస్యలను ఎందుకు పరిష్క రించడం లేదో వారికైనా కనీసం తెలుస్తుందా అని ముక్కున వేలు వేసుకుంటున్నారు. మిగతా 2లో

# స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

## – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 23): నైపుణ్యత కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగాల కరకు ఎదురుచూడకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న తరహ పరిశ్రమల ఏర్పాటుతో పాటు స్వయం ఉపాధి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఖాదర్ ఆధ్వర్యంలో స్థానక శ్రీశైలం – హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన నెలకొల్పిన ఏడిఎంఎస్‌స్కూటీ షోరూం ను శుక్రవారం జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము , టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి దావ ధనుంజయ, ముస్లీం మతపెద్దలతో కలిసిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధితో మరో పదిమందికి ఉపాధినిచ్చేందుకు షోరూం ను ఏర్పాటుచేసిన ఖాదర్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో అలీం, నాజర్, జగన్, మెకానిక్ బాబా, కొండల్‌రెడ్డి, ఖలీల్, ఖాదర్, జలాల్ , ఎస్.ఐ వెంకటేష్, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమయానికి బస్సులు నడపాలి : ఎస్ఎఫ్ఐ



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): షాద్‌నగర్ ఆర్టీసీ డిపో పరిధిలో విద్యార్థుల పాఠశాలలు, కళాశాలలకు సమయవేళలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సమయానికి బస్సులు రాకపోవడంతో అటు పాఠశాలలు, కళాశాలలకు వచ్చేందుకు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో బస్సులు నడపాలని, చాలా గ్రామాలకు బస్సులు రాకపోవడంతో కిలోమీటర్ల మేర విద్యార్థులు చదువుకోసం కాలినడకన రావాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులను సమయానికి నడిపి విద్యార్థుల ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిపో అధికారులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో వ్యాకాసా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్, భరత్, మానస, లహరి, సాత్విక, షాలిని, తరుణ్, ఆకాష్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే కేంద్రంగా కొందుర్గు మారాలి

***మొదటిపేజీ తరువాయి...***

శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో మినిస్టేడియం సమీకృత గురుకులాలకు సంబందించిన స్థలపరిశీలనకు ఆయన అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...విద్యా అభివృద్ధికి ప్రతి ఒక్కరు ఐకమత్యంతో కృషి చేయాలని అన్నారు. అబివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేయాలని తెలిపారు. మినిస్టేడియం ముఖ్యంగా క్రీడలకు ప్రాదాన్యం ఇస్తుందని అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు కొందుర్గును అన్ని విధాల అభివృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాంగీర్, నర్సింహులు, గోవర్ధన్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, అధికారులు పారీకార్యకర్తలు పాల్గోన్నారు.

## బీఫార్మసీ చదువుతున్న విద్యార్థిని అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 23):బీఫార్మసీ చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన నాయిని వెంకటేష్ కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అతని రెండవ కుమార్తె అక్షయ వయస్సు 19 సంవత్సరాలు, విద్యార్థి ఇబ్రహీంపట్నంలోని శ్రీ దత్త కళాశాలలో బీఫార్మసీ 1వ సంవత్సరం చదువుతోంది. గత 4,5 రోజులుగా ఆనాఆరోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే ఉంటుంది. ఈనెల 20న సుమారు 8:30 గంటలకు నామని వెంకటేష్ అతని భార్య పనికి వెళ్లారు. ఆ సమయంలో అతని అత్త,మామ తన కూతురితో సహా ఇంట్లో ఉన్నారు.అదే రోజు 1: గంటల సమయంలో అతని కూతురు పుస్తకాన్ని తన స్నేహితులకు ఇస్తానని చెప్పి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో వెంకటేష్ తన కూతురు గురించి చుట్టూ పక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఫలితం లేకపోయింది. తన కూతురు తెలుగు ఇంగ్లీష్ భాష మాత్రమే మాట్లాడుతుందని, తగు చర్యలు తీసుకోవాలని వెంకటేష్ పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# జల్ పల్లిలో అధికారులు ఉన్నారా లేరా?



***మొదటిపేజీ తరువాయి...*** ఇంతకీ మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ అయిన ఉన్నారా వారికైనా తమ సమస్యలు తెలుస్తున్నాయా,మరి జల్ పల్లి గ్రామంలోనే మున్సిపల్ కార్యాలయం ఉండి అక్కడనే ఇన్ని సమస్యలు ఉంటే ఎలా కమిషనర్ మేడం అని ఆవేదన చెందుతున్నారు.ట్యాక్సులు వసూలు చేసే శ్రద్ధ కమిషనర్ మేడంకు పనులపై ఎందుకు లేదు ఉంటే అంత నిర్లక్ష్యంగా ఎందుకు? ఇక్కడ జనం ఉన్నారనుకుంటున్నారా లేక ఇక్కడి ప్రజలు మనుషులు కారనుకుంటున్నారా అని ప్రశ్నిస్తున్నారు.ట్యాక్సులు కట్టేచోట పనులు జరగడం లేదు కానీ ట్యాక్స్ లు కట్టనిచోట మాత్రం పనులు శరవేగంగా జరుగుతున్నాయంటున్నారు. నిధులు వెచ్చించనక్కర్లేదు, కనీసం మరమ్మత్తులైన చేసి వెళ్ళండని కమిషనర్ ను వేడుకుంటున్నారు జల్ పల్లి గ్రామ ప్రజలు.



## మాడ్గుల మండలంలోని 7 క్లస్టర్లకు నూతన ఏఇఓలు

★ఏఓ గౌతమ్ బదిలీపై వెళ్ళగా నూతన ఏ.ఓగా అరుణకుమారి, మరికొందరు నూతన ఏఈఓలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): మాడ్గుల మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న కె. గౌతమ్ నార్కెట్‌పల్లికి బదిలీపై వె ళ్ళగా ఆయన స్థానంలో ఆమనగల్లు మండలం నుండి నూతన ఏఓగా అరుణకుమారి మాడ్గుల కు వచ్చారు. అదే విధంగా మండలంలోని 7 వ్యవసాయ క్లస్టర్లలో ఏఇఓలుగా పనిచేస్తున్న రాధమ్మ, భూదేవి, గోవర్ధన్, నవ్యలు బదిలీపై వేరు వేరు మండలాలకు వెళ్ళగా వారి స్థానంలో మాడ్గుల వ్యవసాయ క్లస్టర్‌కు వాహిని, బ్రాహ్మణపల్లి క్లస్టర్‌కు శ్వేత, కలకొండ క్లస్టర్‌కు భార్గవి, అందుగుల క్లస్టర్‌కు జ్యోత్స్న, కొల్కులపల్లి క్లస్టర్‌కు ఇంచార్జ్ ఏఇఓగా జ్యోత్స్న, నాగిల్ల క్లస్టర్‌కు రాజేష్‌నాయక్, ఇర్విన్ క్లస్టర్‌కు ప్రియాంక ఏఇఓలుగా ఉన్నారు. ఆయా క్లస్టర్లలోని గ్రామాలు, తాండాల రైతులకు ఏఇఓలు అందుబాటులో ఉంటూ వ్యవసాయశాఖ ద్వారా సలహాలు, సూచనలు అందించేలా ఏఓ అరుణకుమారి పర్యవేక్షించనున్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్ రెడ్డి ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): కడ్తాల్ గ్రామానికి చెందిన సిద్దిగారి జంగయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు నర్సింహ్మారెడ్డి జంగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ప్రభుత్వం ద్వారా రైతుభీమా తొందరగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని కుటుంబానికి భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, సిద్దిగారి వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి బోనాల పండగ ప్రతీక

## ★బోనాల ఉత్సవ కమిటీకి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి రూ. 1,00116/– విరాళం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈనెల 24నుండి జరిగే గ్రామదేవత పోచమ్మ ,మైసమ్మ, వివిధ కుల దేవతల బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బోనాల ఉత్సవ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం కాటమయ్య బోనాలు , 25న పెద్దమ్మ, బీరప్ప, ఈదమ్మ, మడేలయ్యస్వామి బోనాలు, 26న పోచమ్మతల్లి బోనాలు, 27న రేణుకఎల్లమ్మ బోనాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి వివిధ దేవాలయాలను సందర్శించి బోనాల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. నాలుగు రోజులపాటు గ్రామంలో జరిగే బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని, దేవాలయాల దగ్గర పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. బోనాలు తెలంగాణ సంస్కృతికి సంప్రదాయానికి ప్రతీకలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటే ప్రధాన పండగల్లో ఒకటైన బోనాల ఉత్సవాలు రాజకీయాలకతీతంగా ప్రజలంతా కలిసికట్టుగా జరుపుకోవాలని లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో నిర్వహించే పోచమ్మ బోనాల ఏర్పాట్ల కోసం తనవంతుగా పోచమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు నిర్వహణ ఖర్చుల నిమిత్తం సొంత నిధుల నుండి ఒక లక్షా నూట పదహారు రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్యం యాదవ్, నిర్వాహక సభ్యులు చేగురి రాములు,బాచిరెడ్డి నరేందర్ రెడ్డి, మాలే మల్లేష్ గౌడ్, గుద్దేటి వెంకటేష్, కోశిక యాదయ్య, గుద రాములు, కేశని వెంకటేష్,ఎర్రోళ్ల కార్తిక్,సోమరాజు వెంకటేష్,ఐతేరాజు శ్రీను,కారుకొండా వెంకటేశ్, తట్టపల్లి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీని తనఖీ చేసిన ఎంపీడీఓ

చౌదరిగూడ, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): మండలంలోని ఎదిర గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. పింఛన్‌దారులకు ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేయాలన్నారు. ఎవరైనా వేలిముద్రలు రాకుంటే కంగారు పడవద్దని, గ్రామ కార్యదర్శి పింఛన్ మీకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం ముష్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముష్టిపల్లితండాలో ఈజీఎస్ నిధుల ద్వారా చేపట్టిన మామిడి చెట్ల పెంపకం, పశువులపాక (క్యాటిల్ షెడ్డు)ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనూష, టెక్నికల్‌అసిస్టెంట్లు వినోద్‌కుమార్, దేవోజీ, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు



శిక్షణ పొందిన సుమారు 300 వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ రావు, సెట్విన్ ఇంచార్జ్ వనజ కలిసి పరిశీలించారు.నేటి ఆధునిక ప్రపంచంతో ప్రతి ఒక్కరూ పోటిపడే విదంగా మెజార్టీ మహిళలు ప్రస్తుతం తమకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ పొంది విజయాలను సాదిస్తున్నారని తెలిపారు. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలలకు సెట్విన్ ఓ వారధిలా మారి ఉద్యోగ, ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతీయువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందటం ద్వారా ఉపాధి అవకాశాలలు సులభతరం అవుతుందన్నారు.ఇక్కడ బ్యూటీషియన్, ప్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కు, టైలరింగ్,జ్యూట్ బ్యాగులతయారి, ఏసీ, రిఫ్రిజిరేటర్ తదితర 22 కోర్సులలో శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారన తెలిపారు. భవిషత్తులో యువతీ యువకులకు మరింత మెరుగైన రంగాలలో శిక్షణ అందించాలనే సంకల్పంతో మరిన్ని కోర్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జ్ వనజ తెలిపారు. వచ్చే మంగళ వారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం అవుతున్నందున ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాలకోసం 7207816959 నెంబర్ ను సంప్రదించగలరని పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం

● ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

పూడూర్, న్యూస్ (ఆగస్టు 23)ః జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం సభ్యులు ఆటపాటల రూపంలో సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు బాల్యవివాహాల నిర్మూలన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా ఇతర అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో అతిపెద్ద మోసం ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరు సహకరించాలని అన్నారు. అవసరమైతే తప్ప 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నిరంజన్ ఆంజనేయులు కళాజాత బృందం సభ్యులు అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పీరంపల్లిలో అసలు ఏం జరుగుతుంది?

***మొదటిపేజీ తరువాయి...*** బాధితుల్లో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషయంగా ఉందని,మరి కొంత మంది పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.తమ గ్రామంలోని ప్రజలకు ఆకస్మాత్తుగా ఏం జరుగుతుందో తెలియక గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.గ్రామస్థులు మాత్రం తమ గ్రామవాసులు ఇలా కావడానికి కల్తీ కల్లే కారమణమని ఆరోపణాలు చేస్తుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం దీన్ని కొట్టిపారెస్తున్నారు.వారి అస్వస్థతకు గ్రామంలోని కలుషిత నీరే కారాణమై ఉండోచ్చని పేర్కోనడం గమనార్హం.ఎంపిడిఓ స్థాయి అధికారి,పంచాయతీ అధికారులు మాత్రం కలుషిత నీరు కారణం కాదు,కల్తీ కల్లు కారణమై ఉండోచ్చని వారు పేర్కోంటున్నారు.గ్రామంలో అనార్యోగానికి గురైన ప్రజలకు చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు.హెల్త్ క్యాంపులో అనారోగ్యానికి గురైన వారికి చికిత్సలు చేస్తున్నారు.పరిస్థితి విషమంగా ఉన్న వారిని ఇతర ఆసుపత్రలకు తరలిస్తున్నారు.కాని తమ అస్వస్థతతకు కారణం మాత్రం ఏంటో తెలుసుకోలేకపోతున్నారు.అటూ అధికారులు,ఇటూ ప్రజలు పీరంపల్లి గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నారు.పీరంపల్లి బాధితులను శుక్రవారం వికారాబాద్ మిషన్ ఆసుపత్రిలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరామర్శించారు.వారి అస్వస్థతకు కారణం కల్తీ కల్లేనని ఆయన మీడియాకు తెలిపారు.కాని ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ విజయ్ భాస్కర్ గౌడ్ మాత్రం



పీరంపల్లిలో కల్తీ కల్లు విషయంలో ఎలాంటి నిర్ధారణ జరగలేదని,అది సీజనల్ వ్యాధుల వల్ల కావోచ్చు అని,ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన ఏది నిజమో తెలుస్తుందని,గ్రామంలోని కల్లు విక్రేతపై కేసు నమోదు చేసినట్లు మీడియాతో తెలిపారు.ఇదే విషమై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ను వివరణ కోరగా పీరంపల్లి గ్రామంలో ప్రజల అస్వస్థతతకు కారణం తెలియడం లేదని,గ్రామంలోని కల్లు దుకాణంలోని కల్లు శాంపిల్ను,నీటి శాంపిల్ను ల్యాబ్ పంపామని తెలిపారు.ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఏం కారణమో తెలుపుతామన్నారు.అప్పటి వరకు గ్రామంలో హెల్త్ క్యాంపు కొనసాగుతుందన్నారు.

# రేపే తాండూరు హిందు ఉత్సవ సమితి సమావేశం

● అందరు హాజరుకావాలి ● కార్యదర్శి పట్లోళ్ళ నర్సింహులు వెల్లడి



కార్యదర్శి నర్సింహులు.

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 23)ః తాండూరు హిందు ఉత్సవ సమితి సమావేశం రేపు ఉదయం ఆదివారం నాడు జరుగనుంది.ఈ సమావేశం వివరాలను హిందు ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు వెల్లడించారు. పట్టణంలోని ఆర్యవైశ్య ఏసి కళ్యాణ మండపంలో ఉదయం పదిన్నర గంటలకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంకు సమితి ప్రతినిధులు, హిందు బందువులు,తదితరులు హాజరు కావాలి అని నర్సింహులు కోరారు.ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపనున్నట్లు ఆయన చెప్పారు.

# కల్తీ కల్లు కాదు.. డయేరియా అయ్యుండొచ్చు

● కల్లు శాంపిల్స్ సేకరించాం..కల్లు విక్రేతపై కేసు నమోదు

● ల్యాబ్ రిపోర్ట్ రాగానే చర్యలు ● జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్.

వి క ా ం ా బ ా ద ్ ,మేజర్ న్యూస్(ఆగస్టు 23)ః వికారాబాద్ మండలంలోని పిరంపల్లి గ్రామంలో తీవ్ర అస్వస్థతకు గురైన వారంతా కల్తీకల్లు తాగి అస్వస్థకు గురి కాలేదని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిరంపల్లి గ్రామంలో కల్తీకల్లు వల్ల ప్రజలంతా అస్వస్థతకు గురైనట్లు తాము విశ్వసించడం లేదని అన్నారు.గత కొన్ని రోజులుగా అధిక వర్షాలు కురుస్తున్నాయని కలుషిత నీరు తాగి ప్రజలంతా అస్వస్థతకు గురి కావచ్చునని అభిప్రాయపడ్డారు.ఎక్కువ మంది ప్రజలు వాంతులు,విరేచనాలు చేసుకుంటున్న కారణంగా డయేరియా వ్యాధి సోకి ఉండవచ్చునని అన్నారు.కల్లు తాగని వారు కూడా తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు,విరేచనాలు చేసుకుంటున్న కారణంగా డయేరియా వ్యాధి సోకి ఉండవచ్చునని తాము భావిస్తున్నామని అన్నారు.ప్రజల ఆరోగ్యం దృశ్య అనుమతి లేకుండా కల్లు విక్రయిస్తున్న నర్సింలు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.అలాగే కల్లు శాంపిల్స్ సేకరించి కోర్టుకు డిపాజిట్ చేస్తామని కోర్టు అనుమతితో ల్యాబులో పరీక్షించి కల్లులో డైజోఫామ్ గానీ ఇతర ఏ మత్తు పదార్థాలు కలిగివున్న సంబంధిత దుకాణం యజమానిపై చర్యలు తీసుకుంటామని వారి లైసెన్స్ ను రద్దు చేస్తామని తెలిపారు.ప్రజలు అపోహకు పోవద్దని కోరారు.పిరంపల్లి సంఘటనను దృష్టిలో పెట్టుకొని వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని కల్లు దుకాణాల్లో దాడులు నిర్వహించి శాంపుల్ సేకరించినట్లు తెలియజేశారు.జిల్లావ్యాప్తంగా 120 శాంపిల్స్ సేకరించగా వాటిలో నాలుగు కేసులు నమోదు చేసి వారి లైసెన్సును రద్దు చేసినట్లు తెలిపారు. పిరంపల్లిలో మరికొన్ని రోజులపాటు మెడికల్ క్యాంపు నిర్వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలియజేశారు.ఈ మేరకు మెడికల్ క్యాంపు కొనసాగించాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించినట్లు ఆయన వివరించారు.

# గ్రామాలు మున్సిపాలిటీలలో విలీనం పై గ్రామ సభలు



కొర్రెముల గ్రామ పంచాయతీ సమావేశంలో ఎజెండా వినిపిస్తున్న కార్యదర్శి సునిత.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(ఆగస్టు 23) : ఘట్కేసర్ మండలంలోని గ్రామాలను మున్సిపాలిటీలలో కల్పడానికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామాలను సమీపంలోని మున్సిపాలిటీలలో కలపడానికి ప్రజలు సుముఖత తెలిపారు. ఇదే సమయంలో జిహెచ్ఎంసిలో కలపవద్దని, మరో ఐదు ఏళ్ళ వరకు మున్సిపాలిటీలు కొనసాగించాలని సూచించారు. గ్రామాలు ఇంకా అభివృద్ధి చెందలేదని, ఐదేళ్ళు మున్సిపాలిటీలుగా కొనసాగితే మరికొంత అభివృద్ధి సాధ్యమైతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపు కేసులో వ్యక్తికి జైలు శిక్ష

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23): వరకట్న వేధింపు కేసులో నేరం రుజువు కావడంతో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పినట్లు కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు...కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం మాటూర్ గ్రామానికి చెందిన కానగడ్డ భగవంత్రెడ్డికి 2006లో వివాహం జరిగింది. కొంత కాలం సజావుగా సాగిన వీరి కాపురంలో కానగడ్డ భగవంత్రెడ్డి తన భార్యను వరకట్నంగా ఎక్కువ డబ్బులు తీసుకురావాలని వేధిస్తుండగా బాధితురాలు 2014 జూన్ 22న కొడంగల్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ సంఘటనపై అప్పటి ఎస్సై ఏ.ప్రవీణ్కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తికి కేసు వివరాలు అందించారు. కోర్టులో వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి శుక్రవారం నిందితుడికి సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తున్నట్లు తీర్పును ఇవ్వడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ముగిసిన కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు

★ ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, బీజెపి నేత, జడ్‌పి వైస్ చైర్మన్, వివిధ పార్టీల నాయకులు ★అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదాన కార్యక్రమం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 23): ఆమనగల్లు పట్టణ సమీపంలోని సురసముద్రం చెరువుకట్టపై ఉన్న కట్ట మైసమ్మ ఆలయంలో ఈనెల 21నుండి కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ముగింపు ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటి చైర్మన్ మొక్తాల బాలమణివెంకటయ్య, ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఉదయం 7-30గంటలకు అంగన్యాస కళాన్యాసములు, అంతరాలయ ప్రవేశము, ఉదయం 11-30గంటలకు కట్టమైసమ్మ దేవత యంత్రప్రతిష్ట మధ్యాహ్నం 12-05గంటలకు మహాదేవ హోమం , మధ్యాహ్నం 2గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా కట్టమైసమ్మ దేవాలయాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బాలమణి వెంకటయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిధులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల తాజా మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణయాదవ్, విజయ్‌కృష్ణ, చెన్నకేశవులు, లక్ష్మణ్, గోరటి జ్యోతినర్సింహ్మ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము, బిక్కుమాండ్ల నర్సింహ్మగుప్త, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ, వివిధ పార్టీల నాయకులు మానయ్య, తిప్పిరెడ్డి రాంరెడ్డి, జగన్, మహేష్, కండె సుమన్, సామల కృష్ణయ్య, కాలె మల్లయ్య, యాదగిరి, రాజు, పాతకోట శ్రీశైలం, కెకె శ్రీను, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.





## విద్యార్ధులకు ఉచితంగా ఆర్‌టిసి బస్ పాసులు అందజేత...



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 23)ః మణికొండ మున్సిపల్‌లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్ధులకు మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు రామక్రిష్ణారెడ్డి విద్యార్ధులకు ఉచితంగా బస్ పాసులు అందజేశారు. మణికొండ మున్సిపల్‌లోని నార్సింగి, షేక్‌పేట తదితర ప్రాంతాల నుండి ఆర్‌టిసి బస్సులో ప్రయాణించి వ స్తున్న విద్యార్ధులకు ఈ సంవత్సరంకి గానూ 227 బస్సుపాసులను రామక్రిష్ణారెడ్డి తన సోంత నిధులతో విద్యార్ధులకు అందజేశారు. విద్యార్ధులకు సాయం చేసినందుకు గానూ విద్యార్ధులు కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్‌టిసి యాజమాన్యం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్, సిఆర్‌సి ఇంచార్జి దర్మేందర్, పాఠశాల ఇంచార్చి శోభా, నార్సింగి మర్కెట్ కమిటి మాజీ చైర్మన్ బుద్ధోళు శ్రీరాములు, శ్రావణ్, గంగాధర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ చేసిన నిన్న ధర్నాలో రైతులు లేరు...?

▶▶ మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి తో సహా రాజకీయ నిరుద్యోగులే... ▶▶ 10ఏళ్లు అన్నదాతలు గుర్తుకు లేరు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కేటీఆర్‌కు యాదికొచ్చారు మహేశ్వరం కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 23):నిన్న బాలాపూర్ మండల కార్యాలయం వద్ద భారత రాష్ట్ర సమితి ధర్నాలో రైతులు లేరని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో సహా రాజకీయ నాయకులే కూర్చున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా కల్వకుంట్ల తారక రామారావుకు రైతులు గుర్తుకు రాలేదా అని అన్నారు. కారు కూతలు - డ్రామాలు ఆపి రైతు రుణమాఫీ పై అవగాహన కల్పించుకోవాలని కోరారు. రైతు రుణాలను రెండు లక్షల వరకు తప్పకుండా ఏకకాలంలో మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని కానీ ప్రజలలో ఉనికి ప్రశ్నార్ధకంగా మారటంతో భారత రాష్ట్ర సమితి కమిటీ నాయకులు రామారావు డ్రామాలు ఆడుతున్నారని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మండిపడ్డారు. బ్యాంకు అకౌంటు పాస్బుక్ ఆధార్లో ఉన్న పేర్ల మధ్య తేడా వల్ల సాంకేతిక సమస్య ఏర్పడి కొందరికి రుణమాఫీ ఆగిందని అన్నారు. వ్యవసాయ అధికారులకు మళ్లీ దరఖాస్తులు తీసుకోవాలని కోరామని ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని అందరికీ రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజలందరూ బి ఆర్ ఎస్ నేతల మాయమాటలు నమ్మోద్దన్ని కోరారు. మాజీ మంత్రి సబిత చేసిన ధర్నాలో రైతులు కాకుండా రాజకీయ నిరుద్యోగులు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్లు గెలిచి నాలుగున్నర సంవత్సరాలయిన ఏ వార్డులో ఏ పనులు చేశారు. ఒకసారి చూపించాలని ప్రజల తరపున రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు.. ఈ కార్యక్రమంలో రామిడి కృష్ణారెడ్డి, సోను నాయక్, వెంకట్ గౌడ్, రమేష్ నాయక్, నవీన్, నరేష్ నాయక్, జంగయ్య గౌడ్, శివా గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 23)ః చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి మండలాల్లో చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అండర్-14, అండర్-17 జోనల్ స్థాయిలో క్రికెట్ పోటీలను చేవెళ్ల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....మూడు మండలాల నుండి సుమారుగా 25పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో నైపుణ్యం కలిగిన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఆట,పాటలతో చదువు కొనసాగాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ సెక్రటరీ ప్రభాకర్, ఉపాధ్యాయులు సామాజికవేత్త ఆశీర్వాదం, వివిధ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు, సీఆర్పీ కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వారం ఏర్పాటు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 22): జానంపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ద్వారాన్ని దాత ఎంపీడీఓ శరత్‌చంద్రబాబు సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనం ఎంతో ముఖ్యమైందని, అలాంటి దర్శన భాగ్యం కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ముక్తికి మార్గం వైకుంఠ ద్వారమని, ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ సహకారంతో వైకుంఠ ద్వారంపై అనంతపద్మనాభుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి వెంకట్రావు, యాదవచారి, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, కానుగు అనంతయ్య, కిషన్, ప్రతాప్‌రెడ్డి, ఒగ్గు కిషోర్, సురేందర్‌రెడ్డి, అప్పి, భూపాల్, దామోదర్‌రెడ్డి, స్వాతి శివ, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్**

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22) : వర్షాకాలంలో వచ్చె సీజనల్ వాద్యుల బారిన ప్రజలు పడకుండా ఉప్పల చారిటబుల్ ట్రస్టు, కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోని వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మీషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ ప్రలజకు సూచించారు. మండల పరిదిలోని గట్టిప్పలపల్లి గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ ఆద్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనుభవజ్ఞులైన డాక్టర్‌అఖిల్, డాక్టర్ అనిల్, కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 400 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, బిపి, షుగర్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధులకు చికిత్సలు అందించి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం




తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, జోలం వెంకటయ్య, నూనే రాఘవేందర్, బొల్లి కృష్ణ, అంజనేయులుగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మైసయ్య, కిషన్‌రెడ్డి, పాపిరెడ్డి, మండల కృష్ణయ్య, రేణురెడ్డి, నాగరాజు, చెన్నయ్య, బుచ్చిబాబు, అంజయ్య, భాస్కర్, శ్రీశైలం, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని కందుకూరు మహరాజుల కాలనీలో నూతనంగా మేతరిని ఎన్నుకున్నారు. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న కె.పాండు స్థానంలో గడ్డం కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కొమ్మగళ్ల జంగయ్య, యూత్ అధ్యక్షుడు కె.మనోహర్, సహయకులు కె.పుల్లయ్య, కె.నర్సింహ, కోడిగంటి యాదయ్య, అంజయ్య, కొమ్మగళ్ళ బాల్‌రాజ్, కోడిగంటి రాములు తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్, కందుకూరు

# సంక్షేమ,అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత అధికారులపై ఉంది

● జిల్లా అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి ● జిల్లాలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలి ● రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి

● కలెక్టరేట్‌లో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు-2024 ముసాయిదా బిల్లు, ఎల్ఆర్ఎస్ పై అవగాహన కార్యక్రమం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు 23)ః సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఇంటికి చేర్చే భాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర శాసన సభ సభాపతి(స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు-2024 ముసాయిదా బిల్లు, ఎల్ఆర్ఎస్ పై అవగాహణ కార్యక్రమంతో పాటు జిల్లాలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో పాటు చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,పరిగి,తాండూరు,చెవెళ్ల ఎమ్మెల్యేలు టి.రాంమ్మోహన్ రెడ్డి,బుయ్యని మనోహర్ రెడ్డి,కాలె యాదయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... సామాన్య ప్రజానిక సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్నేహపూర్వకంగా , సమన్వయంతో, కలిసికట్టుగా పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు రెండు కళ్ళల్లాగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో జిల్లా ఎంతగానో అభివృద్ధి దిశగా వెళ్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు, విద్యారంగా అభివృద్ధితో పాటు 400 కోట్ల నిధులతో అనంతగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూపకల్పన గావించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రం ఎంతో ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయం, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. వర్షాల వల్ల పంట నష్టం జరిగినట్లయితే నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి నెల ముఖ్యమైన శాఖలపై సమీక్షలు నిర్వహించడం



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు.

జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సమిక్ష నిర్వహించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. గతంలో ధరణి ద్వారా ఎంతో మంది రైతులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. భూముల సమస్యలను సత్వర పరిష్కారానికి భూమాత చట్టాన్ని తీసుకువస్తున్నట్లు సభాపతి తెలిపారు. భూమాత చట్టమును పటిష్టంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావి వర్గం, న్యాయ వాదులు, స్వచ్ఛంద సంస్థల సలహాలను పరిగణనలోకి తీసుకుని భూమాత చట్టం ద్వారా భూముల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.సమస్యల పరిష్కార నిమిత్తం కోర్టుల చుట్టూ తిరుగకుండా కింది స్థాయిలోనే సమస్యలను పరిష్కార దిశగా భూమాత ద్వారా సాధ్యమవుతుందని ఆయన అన్నారు. 2014 కంటే ముందు వున్న సాదా బైనమ సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.జిల్లాలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలంలో చెరువులు, కుంటలు ఎన్ని నిండాయి, ఎన్ని ఎకరాలకు సాగునీరు ఇవ్వగలుతామో క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికలను సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు.పశు సంపదను సంరక్షించుకునే బాధ్యతలో భాగంగా పశువులకు వాక్సినేషన్ కు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. గురుకుల పాఠశాలలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు మంచి నీటిని సమృద్ధిగా అందేలా, స్వచ్ఛమైన నీటిని అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగ్నా నది ద్వార మంచి నీరును అందించే దిశగా మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య, విద్యుత్తు, మైనింగ్, అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన పనులపై సమీక్షించారు.ఈ సమీక్షా సమావేశంలోపార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి , శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, పరిగి, తాండూర్, చేవెళ్ల శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య , అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,మున్సిపల్ చైర్‌పర్సన్‌లు మంజుల రమేష్, స్వప్న పరిమల్,ముకుంద అశోక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు పాల్గొన్నారు.

# రోగాల బారిన పడ్డ తండావాసులు



రోగాల బారిన పడ్డ తండావాసులు.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23)ః దోమ మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి పెద్ద తండా సమస్యల వలయంలో రోజు రోజుకు కూరుకు పోతున్నదని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల పదవికాలం ముగిసిన అనంతరం ప్రత్యేక అధికారుల పాలనలో పాలనా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిపోయింది. ఊరి మధ్యలో పెంట కుప్పలు తండాలో స్వచధనం పచ్చదనం కార్యక్రమం కేవలం ఫోటో ఫోజులకు మాత్రమే హడావిడి చేసి ముగించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలకు ఆనుకుని ఉన్న పెంట కుప్పలను తీయక పోవడంతో విద్యార్థులు సైతం రోగాల బారిన పడుతున్నారని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్ర పరిసరాలు ఉండడంతో దోమల బెడద ఎక్కువగా ఉందని ఎలాంటి రక్షణ చర్యలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.త్రాగు నీరు లేకపోవడంతో ఇబ్బందులు గత రెండు నెలల నుండి తండాలో తాగు నీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, తండా పక్కన ఉన్న పొలాల్లోంచి నీటిని తెచ్చుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోగాల బారిన తండా వాసులు...గ్రామంలో దోమల



నడిఊళ్ళో దర్శనమిస్తున్న పెంటకుప్ప

బెడద కారణంగా తండాలో విష జ్వరాలు ప్రబలడంతో ఆసుపత్రి పాలు అవుతున్నట్లు, తండాలో దాదాపు 80మంది వరకు జ్వరాల భారిన పడినట్లు తండా వాసులు తెలిపారు. అయితే ఇంత జరిగినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని కావున ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



పొలాల నుంచి త్రాగునీరు మోస్తున్న గృహిణులు.

# చెరువుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

● బోడుప్పల్ లో పర్యటించిన హెచ్ ఎండిఏ అధికారులు, మేయర్ అజయ్ యాదవ్



చెరువులను పరిశీలిస్తున్న మేయర్,హెచ్ఎండిఎ అధికారులు.

మేడిపల్లి,మేజర్‌న్యూస్(ఆగస్ట్ 23)ఃబోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు చెరువులను అతిత్వరలో సుందరికరణ చేస్తామని హెచ్ ఎండీఎ అధికారులు తెలిపారు.ఈ మేరకు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి బోడుప్పల్ లోని చెరువులను సందర్శించారు.అనంతరం మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ...త్వరితగతిన చెరువుల అభివృద్ధికి కృషి చేస్తామని, బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెరువులను పూర్తి స్థాయిలో పరిరక్షించేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని అందులో భాగంగానే చెరువుల సుందరీకరణపై దృష్టి సారించాలని అధికారులు కోరామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఎ మేనేజర్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి,కార్పొరేషన్ డీఈఈ,ఏఈఈ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరుశుభ్రమైన భోజనం అందించాలి

● విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలి ● ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలి ● జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/శామిర్ పేట, మేజర్ న్యూస్(ఆగస్టు,23): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరుశుభ్రమైన భోజనం అందించాలని, పాఠశాల నిర్వహణపై విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు సన్నబియ్యంతో అందించే మధ్యాహ్న భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉండాలని శామీర్ పేట్ మండలం లోని అలియాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులకు సన్నబియ్యంతో అందించే మధ్యాహ్న భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అదనపు కలెక్టరు సూచించారు. అదనపు కలెక్టరు పాఠశాలలోని తరగతి గదులను తిరిగి పరిశీలించారు. వంటశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్టపడి బాగా చదువుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకొవాలని అదనపు కలెక్టరు విద్యార్థులకు బోధించారు. మధ్యాహ్న భోజనం రోజు పెడుతున్నారా..! భోజనం ఏలా ఉందని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టరు భోజనం చేసిన అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని వారికి సూచించారు.



# మాల్‌లో భారీగా గంజాయి పట్టివేత

**- అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్ - 5 గురుపై కేసు నమోదు**





యాచారం మేజర్ న్యూస్ (ఆగస్టు 23): ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కారులో 60 కిలోల గంజాయిని హైదరాబాదుకు తరలిస్తూ పట్టుబడ్డారు. గురువారం నాడు సాయంత్రం ఐదు గంటలకు యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో మాల్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తూండగా గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించి, యాచారం ఎస్ఐ మధు కానిస్టేబుల్ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. శనివారం రోజున ఇబ్రహీంపట్నం ఎసిపి రాజు, సీఐ శంకర్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అంతరాష్ట్ర గంజాయి ముఠా న పోలీసు పట్టుకుని విచారించగా ఆంధ్ర రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, ఉక్కుమ్ పేట మండలం, అల్లం పుట్టు గ్రామానికి చెందిన బాబురావు, కుర్ర జయరామును గుర్తించారు వీరి వృత్తి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. బీజ కారు నెంబర్ ఏపీ 39 హెచ్డబ్ల్యూ 0623, ఇందులో సుమారు 60.420 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ స్మగ్లింగ్ లో ఐదుగురుపై కేసు నమోదు చేశారు. .... యువతి యువకులు గంజాయి జోలికి పోవద్దని దానిని సేవిస్తే బ్రతుకు అనేక సమస్యలు వస్తాయని సూచనలు చేశారు. యువత గంజాయికి అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. మిమ్మలని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని తెలిపారు. యువతీ యువకులు గంజాయి బారిన పడకూడదని కోరారు. చట్టపరంగా గంజాయిని అమ్మిన, వాడిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శేఖర్ యాదవ్, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద దళితుల భూములను తక్షణమే వారికి అప్పగించాలి ఆనాడు సర్కారు భూమి.. నేడు పట్టా...

- జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ లు సర్కార్ భూమిని పట్టా చేసిన తాసిల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి లేనియెడల బిఎస్పీ తరపున ఉద్యమం చేస్తాం...
- బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 23): అసైన్మెంట్ ల్యాండ్స్ గాని పేదల భూములను గాని తక్షణమే వారికి అప్పజెప్పాలని లేనియెడల బీఎస్పీ తరపున ఉద్యమం చేస్తామనీ బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం శేఖర్ డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 16 ,18 ,20, లలో భూములను ఎంతో కాలం నుండి పూర్వీకులు ఎస్సీలు సాగు చేసుకుంటున్నారని ఈ నేపథ్యంలో స్థానిక భూస్వాములు ఆ భూములను స్వాధీనం చేసుకొని ఇతరులకు అమ్మారని తక్షణమే వాటిని ఎస్సీలకు అందజేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహం శేఖర్ హెచ్చరించారు. శుక్రవారం నాడు ఆయన బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అదే గ్రామానికి చెందిన భూస్వాములు మధి రెడ్డి యాదిరెడ్డి రఘుపతి రెడ్డి జగత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తిరుపతిరెడ్డి, తిరుమలరెడ్డి వీరంతా 15 నుండి 20 ఎకరాల భూములు కలిగి ఉన్నారని తెలిపారు. వీరు అసైన్డ్ భూములు అని చూడకుండా 16 18 20సర్వే నెంబర్ లోని భూములను రాత్రికి రాత్రే పట్టాలు చేసుకుని తిరిగి ఎస్టీ కులాల వారికి అమ్మి ఎస్సీ ఎస్టీల మధ్యన చిచ్చు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ చట్టం ప్రకారం అసైన్డ్ భూములు వేరే వారికి అమ్మ రాదని చట్టపరంగా వారసత్వం ఉన్నవారికి చెందితే పరవాలేదు కానీ వేరే వారికి అమ్మితే అది చట్ట రీత్యా నేరం అవుతుందని ఈ విషయం అక్కడ ఉన్న ఎమ్మార్వో కు తెలవదా అని సూటిగా ప్రశ్నించారు? ఇదే విషయమై దళితులు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని కలిస్తే ఆయన ఎమ్మార్వో కు ఆర్డీవో, కలెక్టర్లకు, ఫోన్లు చేసి దళితులకు న్యాయం చేయాలని కోరారని, కానీ ఎమ్మార్వో ఎస్సీ భూములను ఎస్టీలకు అసైన్డ్ భూములను కట్టబెట్టారని, ఒకప్పుడు ప్రభుత్వ భూమిగా ఉన్న భూమి ఇప్పుడు పట్టా భూమిగా ఎలా చలామణి అవుతుందని ఇతరులకు కట్టబెట్టిన తహసిల్దార్ పై తక్షణమే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన దిగవలసి వస్తుందని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీలను కలుపుకొని బహుజన సమాజ్ పార్టీ ఉద్యమం కొనసాగిస్తుందని తక్షణమే కలెక్టర్ ఆర్డిఓ స్పందించి చట్టాన్ని ఉల్లంఘించిన ఎమ్మార్వో పై గ్రామ భూస్వాములు మదిరెడ్డి కుటుంబం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండిపడారు. పేదల భూములు వారికి అప్పజెప్పాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆర్డీవోల కార్యచరణాలపై మా ఉద్యమం ఉంటుందని హెచ్చరించారు. లేనియెడల తాము పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపు ఇవ్వవలసి వస్తుందని రాష్ట్ర నలుమూలల కార్యకర్తలకు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహంశేఖర్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి డి. బాలు, టి. సుధాకర్, బీఎస్పీ నాయకులు, మహిళలు పి. బాలమ్మ, యాదమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): కందుకూరు మండలంలోని పలు విద్యుత్ 11 కేవీ ఫీడర్లలలో షిఫ్టింగ్ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కందుకూరు టౌన్-2 11 కెవి, దెబ్బడగూడ 11 కెవి పరిధిలోని వ్యవసాయ ఫీడరల్లలో33 కెవి లైన్ షిఫ్టింగ్ పనులు ఉన్నందున ఉదయం 10:30 నుండి 3-30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దెబ్బడగూడ 11 కెవి, మఖాన్ 11 కెవి పరిధిలో లైన్ షిఫ్టింగ్‌లు, నేదునూరు టౌన్11 కెవి పరిధిలోని మాన్యగూడ, అల్లిఖాన్‌పల్లిలలో కొత్త సర్వీసుల పని నిమిత్తం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులు గమనించి సహకరించాలని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

## డిసిసిబి నూతన చైర్మన్‌కు సింగిల్‌విండో చైర్మన్ సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 23): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి నూతన చైర్మన్‌గా కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డిసిసిబి సమావేశపు హాలులో శుక్రవారం ఉమ్మడి జిల్లాకు చెందిన డిసిసిబి డైరెక్టర్లందరూ నూతన చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సందరభంగా గంప వెంకటేష్ గుప్త మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గతంలో డిసిసిబి చైర్మన్‌గా పనిచేసిన నిజాంపాషా అనారోగ్య కారణంగా రాజీనామా చేయడంతో ఈ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా ఎంపికైన విష్ణువర్ధన్‌రెడ్డిని తనతో పాటు డిసిసి బి డైరెక్టర్లు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, డైరెక్టర్లు రంగారెడ్డి, వంశీరెడ్డి, భీమ్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, భూపాల్‌రావు, నర్సింహ్మ లక్ష్మినారాయణ, జక్కు రఘునందన్‌రెడ్డి, చంద్రు నాయక్, డిసిసిబి సీఈవో లక్ష్మినారాయణ, జిఎం పురుషోత్తం తదితరులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి నాయకులు సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23) : మండల పరిదిలోని చంద్రధన గ్రామానికి చెందిన ముసలి శ్రీశైలం అనారోగ్యానికి గురై హైదరాబాదులోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శ్రీశైలం అనారోగ్య విషయాన్ని తెలుసుకొన్న చంద్రధన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాదులో చికిత్స పొందుతున్న ముసలి శ్రీశైలంను ఆసుపత్రిలో పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. శ్రీశైలం వైద్య ఖర్చులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి 5వేల రూపాయలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు 5వేల రూపాయలు మొత్తంగా 10వేల రూపాయలను చికిత్స పొందుతున్న ముసలి శ్రీశైలం బార్య చెన్నమ్మకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, బక్కి రాఘవేంద్రర్, మాజీ ఎంపిటిసి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సహకారం



తలకొండపల్లి, వేజర్‌న్యూస్ (ఆగస్టు 23) : గట్టిప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించాల్సిందిగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను ఆలయ కమిటి సభ్యులు కోరగా స్పందించిన ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఆలయ నిర్మాణానికి సీకులు, సిమెంట్, తదితర సామాగ్రీ అందజేస్తానని హామి ఇవ్వడం జరిగిందని జినుకుంట్ల భాస్కర్ తెలిపారు. అడగగానే దేవాలయ నిర్మాణానికి సిమెంటు, ఇసుక, మెటీరియల్ అందిస్తాను అని అనడం సంతోషంగా ఉందన్నారు. ఇదివరకు నియోజకవర్గ స్థాయిలో అనేక దేవాలయాల నిర్మాణాలకు చేయూత అందించి, సహకరించిన ఉప్పల వెంకటేష్‌కు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆ పోచమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జినుకుంట్ల భాస్కర్, అంజయ్య, జాన్, జీవ, రమేష్. మహేష్. గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ. హరికిషన్ రెడ్డి, మండల కృష్ణయ్య, ఆంజనేయులు, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగునిపై తప్పని బ్లాక్ మెయిలింగ్ : మౌని రవీందర్



యాచారం మేజర్ న్యూస్( ఆగస్టు23) : మహిళా ఉద్యోగినిపై వేధింపులకు గురి చేస్తున్న యూట్యూబ్ ఛానల్ ఆన్లైన్ దినపత్రిక విలేఖరుల పై చర్యలు తీసుకోవాలని బాధిత ఉద్యోగిని భర్త ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం యాచారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తప్పుడు ఆరోపణలు చేస్తూ 20 లక్షలు డిమాండ్ చేస్తు మహిళా ఉద్యోగిని పై ఆన్లైన్ దినపత్రిక విలేకరులు వేధింపుల గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోపణలు నిరూపిస్తే చట్టపరమైన శిక్షకు తమ సిద్ధంగా ఉన్నామని అసత్య ఆరోపణలు చేస్తూ వేధింపుల గురి చేస్తే మహిళా కమిషన్ , కమిషనర్ ఆఫ్ పోలీస్ రాచకొండ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సదరు విలేఖరి గతంలో దేవరకొండలో ప్రజా ప్రతినిధులపై అసత్య ఆరోపణలు చేసినందుకు కేసులు నమోదైన సంఘటనలు గుర్తు చేశారు. సదరు విలేఖరి కేవలం మట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కన్నుంటుందని చిన్నచితక ఉద్యోగులను వేధింపులకు గురిచేసి ధనార్జన లక్ష్యంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు. నీతి నిజాయితీ గల జర్నలిస్ట్ జర్నలిజానికి మాయని మచ్చల ఇలాంటి వ్యక్తులు తయారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ధనార్జనేదేయంగా బ్లాక్మెయిల్ చేస్తే ఆన్లైన్ యూట్యూబ్ ఛానల్ విలేకరుల కాలం దగ్గర పడిందని జోష్యం చెప్పారు. వేధింపులు ఆపకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పార్టీ నేతలు చెప్పే దివాలా కోరు మాటలు రైతులు నమ్మవద్దు

● ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

● కాంగ్రెస పార్టీ నేతల వెల్లడి



మీడియా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు

తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్ట్ 23) బి ఆర్ ఎస్ పార్టీ నేతలు చెప్పే దివాలా కోరు మాటలను రైతులు, ప్రజలు నమ్మవద్దు అని కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు నేతలు పేర్కొన్నారు తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు రుణ మాఫీ చేయడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు ఇప్పటికే మొదటి, రెండవ, మూడవ దశ ల్లో రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేయడం జరిగింది అని అన్నారు బ్యాంక్ అకౌంట్ నెంబర్స్, ఆధార్ కార్డు నెంబర్స్, వారి వారి పేర్లు తప్పులుగా ఉండడంతో కొందరి డబ్బులు జమ కాలేదు అని అలాంటి వారి నుండి అన్నీ పత్రాలు తీసుకొని రుణ మాఫీ చేయనున్నట్లు చెప్పారు దీనికి బి ఆర్ ఎస్ ఎస్ నేతలు ధర్నా లకు పూనుకోవడం సబాబు కాదు అని వారు పేర్కొన్నారు రైతులను తప్పు దోవ పట్టిస్తూ రెచ్చ గొడుతున్నారు అని వారు విమర్శించారు ప్రజల్లో పూర్తిగా నిరాదరణ కరువవడతో తమ ఉనికి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నరు అని వారు మండి పడ్డారు కొందరు తాండూరు కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నేతలు అడ్డ దిడ్డంగా మాట్లాడుతున్నారు అని అది సరైన పద్దతి కాదు అని ఇలాగే మళ్ళీ మాట్లాడితే పరిస్థితి వేరే రకంగా ఉంటుంది అని హెచ్చరించారు తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నట్లు చెప్పారు పదేళ్ల పాలనలో జరుగలేని అభివృద్ధి ఎనిమిది నెలల్లో జరిగింది అని వారు అన్నారు బోగస్ ప్రొసీడింగ్స్ తొ వారు కాలం గడిపారు అని ఇప్పుడు అలా కుదరదు అని అన్నీ రంగాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయి అని అన్నారు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ద కృషి తోనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులను కలసి అదనపు నిదులు తెస్తున్నారు అని వారు పేర్కొన్నారు ఐదేళ్ల లోపు తాండూరు ప్రాంతం రూపు రేఖలు మారిపోతాయి అని వారు గుర్తు చేశారు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నీ నాన్ లోకల్ అంటే సహించేది లేదు అని వారు మండి పడ్డారు తాండూరు టౌన్ తో పాటు సెగ్మెంట్ లోని వివిధ మండలాల్లో ఎన్నో రకాల అభివృద్ధి పనులు కోట్లాది రూపాయల తో కొనసాగుతున్నాయి అని వారు అన్నారు ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేతలు ధార సింగ్, పురుషోత్తం రావు, ఉత్తమ చంద్,బషీరాబాద్, కోట్ పల్లీ, మార్కెట్ కమిటి ఛైర్మన్ లు మాధవ రెడ్డి, అంజయ్యా, తాండూరు మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ నర్సిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నీరజా బాల్ రెడ్డి, నేతలు అభిబ్ లలా, లోంక నర్సింహులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# దమ్ము ఉంటే భూమి ఎక్కడ కబ్జా చేశానో చూపెట్టండి

● బొంపల్లి కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరిన మాజీ ఎంపీటీసీ రాఘవపురం రాములు



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23)ః కేటీఆర్ పిలుపు మేరకు దోమ మండల కేంద్రంలో రుణమాఫీ వర్తింపజేయాలని ధర్నా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పై బొంపల్లి మాజీ ఎంపిటిసి రాములు అనుచిత వ్యాఖ్యలు చేశారని శుక్రవారం బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. అందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై శుక్రవారం మాజీ బొంపల్లి ఎంపీటీసీ రాఘవపురం రాములు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంపల్లి కాంగ్రెస్ నాయకులకు రాజకీయంగా ఎదురుకునే దమ్ము లేకా నా సొంత విషయాలలో జోక్యం చేసుకుంటున్నారని అలాగే నాకు రుణమాఫి అయ్యింది అంటున్నారు.. రుణమాఫీ ఎక్కడ అయ్యిందో చూపెట్టాలి అని ఆయన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కొంత మంది నన్ను నా గ్రామంలో తిరగనివ్వం నా ఇంటిపై దాడి చేస్తాం అని అంటున్నారు. అంబేద్కర్ విగ్రహం ముందు నుండి కాంగ్రెస్ నాయకులకు మీకు దమ్ము ఉంటే రండి రాజకీయంగా ఇక్కడే మాట్లాడుదాం అని ఆయన అన్నారు. అలాగే పరిగిలో కోళ్ల సురేష్ అనే వ్యక్తి వాడు ఒక అడుక్కతినెటోడు వాడు కూడా నాపై ఏవేవో మాటలు మాట్లాడుతున్నాడని బొంపల్లి గ్రామ ప్రజలు తీసుకొచ్చి గ్రామ సర్పంచిగా ఎన్నుకున్నారు. ఐదేండ్లు గ్రామాన్ని చీడ పురుగుల పట్టి పీడిచిండు. బీఆర్ఎస్ పార్టీలో ఉండి దళిత బందు పథకంలో కారు తీసుకొని కన్నతల్లి లాంటి పార్టీకి మోసం చేశాడు. రేపటి రోజున కాంగ్రెస్ పార్టీకి కూడా మోసం చేస్తాడు ఈ మోసగాడు ఎప్పటికైనా గ్రామ కాంగ్రెస్ నాయకులు జాగ్రత్త వహించాల్సి అవసరం ఉంది. అలాగే ఇంకొకడు గ్రామంలో అప్పగల్ల రమేష్ అనే వ్యక్తి అప్పట్లో దళితబందు కోసం వచ్చి మా నాయకుల కాళ్లు మొక్కాడు. మా పార్టీ నాయకుల అండతో చిన్న చిన్న పనులు చేసుకుని అసెంబ్లీ ఎలక్షన్లో ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిండు అని ఆయన ధ్వజమెత్తారు. అప్పట్లో దోమ మండలంలో కాంగ్రెస్ పార్టీని బతికించిన వ్యక్తిని నేను కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంపీపీగా నిలబడడానికి ఒక్కడు కూడా లేని సమయంలో నా సొంత భూమి అమ్మి బరిలో నిలపడి గెలుపొందాను కానీ నా దృష్టమో.. దురదృష్టమో నేను పార్టీ పెద్దలు కొప్పుల మహేష్ రెడ్డి, నాగిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాను. ఎల్లప్పుడు పార్టీకి కట్టుబడి ఉంటాను అని ఆయన వివరించారు. నేను అంటే బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులకు భయం ఎందుకు వచ్చే స్థానిక ఎన్నికల్లో నన్ను బద్నాం చేయడానికి కుట్రలు చేస్తున్నారని వాక్యానించారు. భూములు కబ్జా పెట్టాను అంటున్నారు. మీకు దమ్ము ఉంటే ఎక్కడ భూమి కబ్జా పెట్టానో చూపెట్టాండి. అవును ఆదర్శ రైతుగా ఉన్న రైతులకు మంచి మంచి విషయాలు సూచనలు తెలియజేశాను. అలాగే ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి తో పాటు పరిగి నియోజకవర్గంలో వంద కిలోమీటర్లు పాదయాత్ర చేశాను యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఉన్నాను. ఈ విషయం బొంపల్లి కాంగ్రెస్ పార్టీ చేవటలకు తెలుసా అని అన్నారు తెలియకుంటే ఈ ఎంఎల్ఏ ని అడగండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు రామన్న మాదిగ, గ్రామ బీఆర్ఎస్ నాయకులు మొయిన్ పాషా, వై. వెంకటయ్య, గౌసొద్దిన్, ముద్దం ప్రవీణ్ యాదవ్, మోసిన్ పాషా, పి. శ్రీనివాస్, ఎమ్. శ్రీనివాస్ కే. నర్సింలు, ఇబ్రహీం మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

● వివరాలు వెల్లడించిన ఎస్ఐ విట్టల్ రెడ్డి వెల్లడి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 23)ః గుర్తుతెలియని పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కరన్ కో ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్సై విటల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జినుగుర్తి గ్రామానికి చెందిన కృష్ణ కుమార్ (30) గురువారం రాత్రి సుమారుగా 8 గంటల సమయంలో గురుతు తెలియని పురుగుల మందు సేవించడం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్యులు ప్రథమ చికిత్స కొద్దిసేపటికి మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు తల్లి ఫిర్యాదులో పేర్కొన్న విషయం ఏమిటి అనగా మృతుడు కృష్ణ కుమార్ మద్యానికి బానిసై,ఏ పని చేయకుండా గ్రామంలోని తిరుగుతూఉండడం,అంతేకాకుండా భార్య రాఖీ పౌర్ణమి రోజు రాఖీ కట్టడానికి పుట్టినిల్లుకు వెళ్లడం, పిల్లల పుట్టకపోవడంతో మనస్థాపానికి గురి గుర్తు తెలియని పురుగుల మందు సేవించి నా కొడుకు మరణానికి ఎవరు కారకుడు తల్లికి రాజుల పేర్కొన్నట్లు వెల్లడించారు మృతుని జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. తల్లి ప్రేమకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23)ః దోమ మండల బి ఆర్ ఏస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బొంపల్లి మాజీ ఎంపీటీసీ ఆర్. రాములు తన మాటలను వెనుకకు తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ సర్పంచ్, రమేష్ తెలిపారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము రైతు పక్షాపతి...రైతులు అందరికి రుణ మాపి చేసింది...ఇంకా ఎవరైనా ఉంటే ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారము త్వరలో మాపి అవుతాయని బొంపల్లి రైతులు ఎవరు ఆధార్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, గుడిసె రాము, బోయిని చంద్రశేఖర్, కురువ రమేష్, కావాలి ప్రభాకర్, హైమద్, ముబేర్, కలీం, అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం




దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 23)ః దోమ మండల పరిధిలోని తిమ్మయపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శారద మూడు సంవత్సరాలు, కవిత తొమ్మిది సంవత్సరాలు ఉపాధ్యాయురాళ్ళుగా పనిచేశారు. వీరు బదిలీపై వేరే పాఠశాలకు బదిలి కావడంతో వారిని గ్రామ ప్రజలు జి.వెంకటయ్య, ఈడిగి రమేష్ గౌడ్,సి.సాయిరామ్, యం.అంజిలయ్య,యం. రాఘవేందర్, సి.రమేష్, యండి.యబద్దీన్, హెచ్.శేఖర్, ఎ.యాదయ్య, సి.శ్రీనివాస్, యం.బాబయ్య, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయురాళ్ళు మాట్లాడుతూ ఈ గ్రామ పాఠశాలలో పనిచేయటం చాలా గర్వంగా ఉందని మమ్మల్ని గ్రామ ప్రజలు స్వంత మనుషులుగా చూసారని మమ్మల్ని సన్మానించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింలు,భాగ్యలక్ష్మి,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

# మా గ్రామాలను ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనం చేయండి

● అవుశాపూర్, అంకుశాపూర్, మాదారం గ్రామసభలో తీర్మాణం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 23): మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గ్రామ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముఖ్యంగా అవుశాపూర్, అంకుశాపూర్, మాదారం గ్రామాల్లో జరిగిన గ్రామసభకు గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గ్రామాలను ఇతర జిల్లాల్లో కలపొద్దని, సమీపంలోని ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏవీకే మోహన్‌రావు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి, ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ చైర్మన్ డొంకెని బిక్షపతిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎలుసాని ఐలయ్య యాదవ్, మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, వీరేశం, నాయకులు కవాడి మాధవరెడ్డి, షేక్ సల్మాన్‌ఖాన్, కవాడి వామన్‌రెడ్డి, కందకట్ల సందీప్‌రెడ్డి, డొంకెని శంకర్‌గౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

# ఈత,తాటి కల్లు కాదు... డైజో ఫామ్ కల్తీ కల్లు

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి
- సంఘటనకు బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలి
- ఒక వ్యక్తి చనిపోవడం బాధాకరం
- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- మిషన్ ఆసుపత్రిలో కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన ఎంపి


మిషన్ ఆసుపత్రిలో కల్తీ కల్లు బాధితులను పరామర్శిస్తున్న ఎంపి కొండా.

వికారాబాద్ ,మేజర్‌న్యూస్( ఆగస్టు23)ః వికారాబాద్ మండలం పీరంపల్లిలో కల్లు తాగి అస్వస్థత గురైన వారిని ఆసుపత్రిలో శుక్రవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ....అది ఈత కల్లు కాదు తాటి కల్లు కాదు అది డైజోఫామ్ కల్లు అని వ్యాఖ్యానించారు. ప్రజలు ఎవరు కల్తీకల్లు తాగ వద్దని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వం కల్తీకల్లును పూర్తిగా నిషేధించాలని కోరారు.కల్తీ కల్లు తాగి మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.కల్లు తాగి అస్వస్థత గురైన వారిని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అనుమతి లేని కల్లు దుకాణాలను వెంటనే తొలగించాలని వారిపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సంఘటనలో నిర్లక్ష్య ధోరణితో ఉన్న అధికారులపై చర్యలు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు,బిజెపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ధారూర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్, వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కోట్ పల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి శ్రీరాఘవేంద్ర హోటల్లో దారుణం

- దోశలో బొద్దింక దర్శనం...కంగుతిన్న కస్టమర్..
- ప్రజల ప్రాణాలతో చెలగాటం


దోసలో బొద్దింకను చూపిస్తున్న బాధితులు.


దోశలో బొద్దింక(రౌండప్‌లో).

మేడిపల్లి,మేజర్‌న్యూస్(ఆగస్ట్ 23)ఃమేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ లో దారుణం చోటు చేసుకుంది. వివరాల్లోకెలితే పీర్జాదిగూడ వరంగల్ జాతీయ రహదారి కి పక్కనే ఉన్న శ్రీరాఘవేంద్ర హోటల్లో శుక్రవారం టిఫిన్ చేయాలని వెళ్లిన ఓ కుటుంబానికి చేదు అనుభవం ఎదురైంది. హోటల్ లో దోశ ఆర్డర్ చేయగా దోశలో మాడిన బొద్దింక దర్శనం ఇచ్చింది. దీంతో కంగుతిన్న కస్టమర్స్ హోటల్ సిబ్బందిని నిలదీసి పోలీసులకు పిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలను సేకరించారు.తినే ఆహారంలో బొద్దింక కనిపించిందని ఇలాంటి ఆహారాన్ని వడ్డించి ప్రజల ప్రాణాలో చెలగాటమాడుతున్నారని హోటల్ సిబ్బందిని నిలదీశారు. తనిఖీలు నిర్వహించినా నిర్వాహకుల్లో మార్పు రావడంలేదని వాపోయారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించడంవల్లనే హోటల్ లల్లో కనీస సుచి, శుభ్రత పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్న పలు ఫుడ్ తయారీ, హోటల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని హోటల్ లైసెన్సు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాదితులు, ప్రజలు కోరుతున్నారు.



రాఘవేంద్ర ఉడిపి హోటల్.

# బీజేఎంసీ 22 వ వార్డులో మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

- మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



అధికారులతో కలిసి పర్యటిస్తున్న మాజీ మేయర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 22 వ వార్డులో మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మాజీ మేయర్, కార్పొరేటర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలో ఆయన జలమండలి జనరల్ మేనేజర్ మహేందర్ నాయక్, టెక్నికల్ అధికారి ఎల్లమయ్య, మేనేజర్ శ్రీనివాసులుతో కలిసి పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. 22 వ డివిజన్‌లో ప్రజలకు నీరు వారానికి ఒక సారి సరఫరా అవుతుందన్నారు. తద్వారా ప్రజలు చాలిచాలని నీటితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా వారానికి ఒకసారికి వచ్చే నీటితో బయట కొనలేక, వచ్చిన నీటిని సరిపెట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కనీసం మూడు రోజులకు ఒక సారి అయినా నీటిని సరఫరా చేసేలా చూడాలని కోరినట్లు వివరించారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# మణికొండలో డ్రైడే... ఫ్రైడే



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 23)ః మణికొండ మున్సిపల్‌లోని 8వ వార్డు నందు శుక్రవారం కేంబ్రిడ్జి ప్రీ స్కూల్ అండ్ డే కేర్ స్కూల్‌లో డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆ సందర్భంగా దోమల నివారణకు పలు జాగ్రత్తలు ఎలా తీసుకొవాలో వివరించారు. అలాగే కాలనీలో ఉన్న అపార్ట్‌మెంట్ వాసులకు నీరు నిలిచి ఉండరాని ప్లేస్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

- జిల్లా భాష పండిత సంఘం కోశాధికారి ఎండి.బషీర్


మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 23): జీవో 28 రద్దు చేసి పాత పెన్షన్ కొనసాగించాలని రంగారెడ్డి జిల్లా భాష పండిత సంఘం కోశాధికారి ఎండి. బషీర్ అన్నారు. శుక్రవారం కందుకూరు మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేదునూరులో మధ్యాహ్నం భోజన సమయంలోనల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో 28 జీవో రద్దు చేసి కొత్త పెన్షన్ (సీపీఎస్)ని కొనసాగించడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పేర్కొన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు పాతపెన్షన్ కోరు కుంటున్నారని తెలిపారు. కొత్త పెన్షన్ విధానం భద్రత లేని పెట్టుబడి కల్గిన విధానం అని అన్నాడు. ప్రస్తుత ప్రభుత్వం మానిపెస్టోలో చేర్చి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయలకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాస్ శర్మ, విజయ మోహన్‌రెడ్డి, సురేష్, గ్లోరి, కౌసల్య, ఎండి.అబ్దుల్లా, కరుణాకర్, శాంత కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

- పేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు


ఆర్థిక సహాయం అందజేస్తున్నదృశ్యం

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 23)ః దోమ మండలపరిధిలో ని బొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన బుక్క బాబు భార్య అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామా కాంగ్రెస్ పార్టీ పెద్దలు అంతిరెడ్డి అంత్యక్రియలకు రూ. 5000 వేలు ఆర్థిక సాయం అందించి, అన్ని విధాలుగా అండగా ఉంటామన్ని గ్రామంలో ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చిన ముందుంటామని, కుటుంబానికీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామా కాంగ్రెస్ మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, నర్సింహా రెడ్డి,గుడిసె రాము, బోయిని శేఖర్, భాస్కర్, కుర్వ రమేష్ , ఇంత్యాజ్, బసీర్, అప్పగాళ్ల రమేష్, కావాలి ప్రభాకర్, హైమద్,ముబెర్,కలిమ్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ధూమ్ ధంగా జరిగిన కరణం పురుషోత్తం రావు జన్మ దిన వేడుకలు

- పెద్ద ఎత్తున విషెష్ చెప్పిన నేతలు, తదితరులు


పురుషోత్తం రావు జన్మ దిన వేడుకల దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 23)ః తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేత మరియు న్యాయవాది ఇన కరణం పురుషోత్తం రావు జన్మ దిన వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి ముందుగా తన నివాసంలో కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, స్నేహితుల మధ్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేతల మధ్య వేడుకలు జరుపుకున్నారు నేతలు కరణం పురుషోత్తం రావు చేత కేక్ కట్ చేయించి కేక్ అందించారు పెద్ద సంఖ్యలో కరణం కు బర్త్ డే విషెష్ చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నేతలు ధారసింగ్, ఉత్తమ చంద్, అజయ్ ప్రసాద్, నీరజ బాల్ రెడ్డి, నర్సింహులు, మార్కెట్ కమిటి ఛైర్మన్ లు మాధవ రెడ్డి, అంజయ్య, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లు రాంచందర్, శ్రీనివాస్ చారి, నింగేష్,రామకృష్ణ,నిరంజన్, వంశీ, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



వైద్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 23) : ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్‌లో సనత్ నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని శుక్రవారం చైర్మన్ కొండల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం, తినే ఆహారం, ఇలా ప్రతిధి కాలుష్యం కావడం కొత్త కొత్త వ్యాదులు వస్తున్నాయని, వయస్సులతో సంబంధం లేకుండా వస్తున్న వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

అంటే ఎప్పటికప్పుడు వైద్య పరిక్షీలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం ఆనందంగా ఉంటుందని అన్నారు. మున్సిపాలిటీలో పనులు చేస్తున్న 170 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బంది ఆరోగ్యంగా ఆనందంగా ఉన్నప్పుడే మున్సిపాలిటీ అని రంగాలలో అభివృద్ధి పధంలో ముందుకు సాగుతుందని అన్నారు. సనత్ నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి కార్మికులకు వైద్య పరీక్షలు చెసి మందులు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, ఏఈ మహిపాల్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, వైద్యులు వెన్నల, మిథున్, రితేష్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకేజ్ కావడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు



బషీరాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23)፡ బషీరాబాద్ మండలంలోని రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన పెద్ద కుర్వ దేవప్ప ఇంట్లో శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో గ్యాస్ లీకేజ్ అవుతుందని దేవప్ప గుర్తించాడు. దీనితో కుర్వ దేవప్ప ఇంటి పక్కనే ఉన్న ముతుమ్ దగ్గరకు వెళ్లి మా ఇంట్లో గ్యాస్ లీకేజ్



ఎందుకు అవుతుందో అని చూద్దాం అని తీసుకువెళ్లాడు. దీనితో ముందే గ్యాస్ లీకేజ్ అయ్యి ఇల్లు గ్యాస్ లీకేజ్ తో నిండిపోయి ఉంటుందని పసిగట్టని ముత్తు మ్ గ్యాస్ లీకేజ్ ఎక్కడ అవుతుందో అని గ్యాస్ ను వెలిగించే లైటర్ తో చెక్ చేశాడు. దీనితో అంతకుముందే ఇల్లు మొత్తం గ్యాస్ లీకేజ్ తో నిండిపోయి ఉండడంతో మంటలు చెలరేగి ముతుమ్ శరీర భాగాలు కాలుతుండగా పక్కనే ఉన్న దేవప్ప ముతుమ్ ను కాపాడడానికి బయటకు తీసుకువచ్చే ప్రయత్నంలో దేవప్పకు కూడా మంటలు తాకి శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కోసం తాండూర్ లోని జిల్లా ఆస్పత్రి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలుపుతున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలు పరిష్కారం కానీ సమస్యలు

- పాత పనులు చూయించి నిధులు స్వాహా చేసిన హెచ్ఎం



అస్తవ్యస్థంగా ఉన్న మరుగుదొడ్లు

బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 23)፡ ప్రభుత్వ పాఠశాలో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మా ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన పనులు అస్తవ్యస్థంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో అయితే పనులు చేయకుండానే బిల్లులు తీసుకున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. బషీరాబాద్ మండల పరిధిలోని క్యాద్గీరా ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ



పాఠశాలకు ఎంపిక అయ్యింది. ఇందులో మౌలిక వసతుల కోసం రూ.లక్ష మంజూరు చేసింది. పాఠశాలల ప్రారంభం నాటికి పనులు పూర్తి కావాలని అధికారులు ఆదేశించారు. కాని ఈ పాఠశాలలో గతంలో జరిగిన పనులను చూయించి నిధులు స్వాహా చేసినట్టు విద్య కమిటీ చైర్మన్ ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో విద్యుత్ మరమ్మతులు ఫ్యాన్లు లైట్లు వాటిపై కూడా బిల్లులు తీసుకున్నట్టు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు స్పందించి పాఠశాలలోని మౌళిక వసతులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు వాటర్ గ్లాసులు పంపిణీ

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23)፡ దోమ మండల పరిధిలోని తిమ్మాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంచినీరు, రాగిజావ తాగడానికి గ్లాసులు డొనేట్ చేసిన అంగన్వాడి ఆయా సి.రేఖ, విఓఏ సి .ఆంజనేయులు వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన నా తరపున ఎలాంటి సహాయమైన చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి ప్రదర్శనలో పాల్గొన్న నాందర్‌పూర్ ఒగ్గు కళాకారులు



ఒగ్గు డోలు ప్రదర్శనలో పాల్గొన్న నాందర్‌పూర్ ఒగ్గు కళాకారులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23): ఈ నెల 22న విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రం వేదికగా ఉత్తరాంధ్ర జానపద జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట్ మండలంలోని నాందార్‌పూర్ శ్రీ మల్లికార్జున ఒగ్గు కళ సేవా సమితి ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారులు 15 మంది పాల్గొని ఒగ్గు డోలు విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున మారుమూల గ్రామం నాందర్‌పూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు జాతీయ స్థాయి ప్రదర్శనల్లో పాల్గొని ప్రశాంస పత్రాలు అందుకోవడం గర్వకారణంగా ఉందని గ్రామస్థులు తెలిపారు.

# వివాహాది వేడుకలో పాల్గొన్న తిరుపతిరెడ్డి



వివాహాది కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23): కాంగ్రెస్ పార్టీ బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ కూతురి వివాహాది కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి హాజరయ్యారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర గార్డెన్‌లో జరిగిన వివాహాది కార్యక్రమానికి తిరుపతిరెడ్డితో పాటు పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, రామచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, నర్సిములునాయుడు, దేశ్యనాయక్, మల్లేశ్, బాల్‌రాజ్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బ్యాగరి రాములు, హాజీబాబా, ఎస్.నర్సిములుయాదవ్, బాబుమీయ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఏయూలో అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్‌పై విశిష్ఠ ఉపన్యాస శ్రేణి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 23): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో యూనివర్సిటీ ఇంటెలిజెన్స్ విభాగం తాజా సాంకేతికతలపై సాంకేతిక అవగాహనను పెంపొదించడానికి అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్‌పై విశిష్ఠ ఉపన్యాస శ్రేణి నిర్వహించారు. భవిష్యత్ అధునాథన కంప్యూటింగ్ ఏఐపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడనున్నాయని కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఎ.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గణేష్‌రెడ్డి, డీన్ ప్రొఫెసర్ వి.విజయ్‌కుమార్, కోకన్వీనర్ డాక్టర్ మనోరంజన్‌దాష్, పి.అర్చన, అధ్యాపక సమన్వయకర్త రాజేశ్వర్, స్టూడెంట్ కోఆర్డినేటర్ అర్జున్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఉనికి కోసం కేటీఆర్ రాద్ధాంతం...

▸▸ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది బిఆర్ఎస్ పార్టీ ▸▸ అబద్దాలకు పుట్టినిల్లు టిఆర్ఎస్ పార్టీది అభివృద్ధికి పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీ : భీమ్ భరత్ ▸▸ కాంగ్రెస్ 8 నెలల పాలనలో రైతులకు రెండు లక్షల సంపూర్ణ రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ ▸▸ టిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో లేదు బిజెపి చేతిలో ఉంది ▸▸ వచ్చే స్థానిక ఎన్నికల కోసమే కేటీఆర్ చేవెళ్ల రుణమాఫీ డ్రామా ▸▸ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి




మొయినాబాద్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలల్లో అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గారెంటీల హామీల్లో ఉచిత బస్సు ఉచిత కరెంటు గ్యాస్ పై సబ్సిడీ రైతు సంపూర్ణ రుణమాఫీ ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు ఇలాంటి పథకాలను అమలు చేసి చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లా నరసింహారెడ్డి అన్నారు శుక్రవారం చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామన భీమ్ భరత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు 9 ఏళ్ల బిఆర్ఎస్ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ పాలనలో రాష్ట్రమంతా అస్తవ్యస్తం చేసి 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేశారని ఆయన విమర్శించారు గత రెండు సార్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఎన్నికల హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలుగా కాలయాపన చేసి సంవత్సరానికి 25 వేల చొప్పున రైతు రుణమాఫీ చేసిన సంగతి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా భీమ్ భారత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాడు తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు కుటుంబ పాలన చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన కేటీఆర్ కుటుంబానికి రైతుల సమస్యలను ప్రశ్నించే హక్కు లేదని ఆయన విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యారెంటీల పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే అది చూసి తట్టుకోలేక ఇక తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ఉనికి ఉన్నది అనే భయంతో చేవెళ్ల రోడ్లపై బీఆర్ఎస్ పార్టీని వెతుక్కునే పనిలో కేటీఆర్ పడ్డారని ఆయన అన్నారు రాజ్ మీ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసు అని దేశంలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెట్టిన ఘన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు

గురువారం నాడు కేటీఆర్ రైతు రుణమాఫీ గురించి ధర్నా చేయడానికి వచ్చిన తీరును వారు తప్పుబట్టారు వాళ్ళు పదేళ్లు అధికారంలో ఉన్న అప్పుడు వారు చేసిన తప్పులన్నిటిని పత్రిక సమావేశం ఎండగట్టారు తెలంగాణ రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం పోయి పరామర్శించిన పాపాన పోలేదు రైతుల వైపు తొంగి చూడని కేసీఆర్ నాడు పక్కన నున్న మహారాష్ట్ర రైతులకు 2 లక్షల రూపాయలు సాయం చేసిన సంగతిని గుర్తు చేశారు రాష్ట్ర రైతులను ఏనాడు పట్టించుకోలేదని 31 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రేవంత్ రెడ్డి ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి చూపించాలని ఎక్కడైనా సాంకేతిక లోపాలతో అరకొర రైతులకు రుణమాఫీ జరిగి ఉండకపోతే ఆయా మండల వ్యవసాయ అధికారిని సందర్శించాలని తెలిపారు బిఆర్ ఎస్ పార్టీ ప్రజల కూడా మనసులో కూడా లేదని అది బిజెపి చేతిలో కీలుబొమ్మ అయిందని వారు ఆరోపించారు పని పాట లేకనే పగటి వేషాలు వేస్తున్నారని ఆయన అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అని వారన్నారు లోకల్ బాడీ ఎన్నికల్లో బెడిసి కొడుతుందనే భయంతో టిఆర్ఎస్ కు భయం పట్టుకుందని జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు సాధించలేని బిఆర్ఎస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో కనుమనే భయంతోనే పగటి వేషాలు వేస్తున్నారని అన్నారు కెసిఆర్ అండతో నాడు ఆక్రమించిన చెరువులను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హైడ్రా సంస్థ ఏర్పాటు చేసి చెరువులను రక్షించే బాధ్యతను తీసుకుంటున్నారని ఏ పార్టీ వారైనా చెరులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానయ్య , ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి తోల్కట్ట మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి , చిలుకూరు మాజీ సర్పంచ్ బద్రప్ప ,, చేవెళ్ళ రాములు , సాయి , జైపాల్ రెడ్డి , చాకలి గూడెం రాజు గౌడ్ మహేందర్ , ఒలికే పాండు భవాని శ్రీనివాస్ భవాని మహేందర్ బొగ్గుల రమేష్ మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దివంగత మేకల ముత్తన్నకు తమ సానుభూతిని తెలిపిన దళిత నాయకులు

అల్వాల్,మేజర్ న్యూస్ : దివంగత మేకల ముత్తన్న కు అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,గద్దర్ అభిమానుల సంఘం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేసాయి.అమరుడు మేకల ముత్తన్న కొన్ని సంవత్సరముల నుండి షెడ్యూల్ కులాల పరిరక్షణ కమిటి, (యస్ .సి.ఆర్.పి. ఎస్.) లో రాష్ట్ర అధ్యక్షులుగా ఆ తర్వాత ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కాస్ట్ రైట్ ప్రొటాక్షన్ సొసైటీ, చైర్మన్ గా 59 ఉప కులాలకు సేవలు అందిచారు. ఆయన మరణం దళిత వర్గలకు తీరని లోటు అని ఆయన కుటుంబ సభ్యుల కు, బందు మిత్రులకు మనో దైర్యాన్ని ప్రసాదిచాలని ఆ పక్కృతి దేవతలను పార్దిస్తున్నామని తెలిపారు.

## ఆలయ కమిటీ సభ్యుల సంకల్పానికి అమ్మవారి అనుగ్రహం తోడైతేనే దేవాలయ నిర్మాణం సాధ్యం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





గాజులారమారం మేజర్ న్యూస్ : ఆలయ కమిటీ సభ్యుల సంకల్పానికి అమ్మవారి అనుగ్రహం తోడైతేనే దేవాలయ నిర్మాణం సాధ్య ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం 125 గాజుల రామారం డివిజన్ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ దైవారాధనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, అమ్మవారి కృాపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఆలయ నిర్మాణం అంటేనే ఎంతో శ్రమ, త్యాగంతో కూడుకున్న పని అని, ఇంత పెద్ద దేవాలయ నిర్మాణం చేపట్టాలంటే ఆలయ కమిటీ సభ్యుల సంకల్పానికి అమ్మవారి అనుగ్రహం తోడైనప్పుడే ఇంతటి నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కు అమ్మవారి ఫోటోను అందజేసి, ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, ఇబ్రహీం బేగ్, వాహీద్, బొయిని మహేష్, ప్రసాద్, శ్రీశైలం, జునైద్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, కిరణ్, రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కొరడా

అక్రమ నిర్మాణాలను సహించే ప్రసక్తే లేదు... టిపిఓ సోమేశ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్లో పరిధిలో గల అక్రమ నిర్మాణాలపై అధికారులు కోరుడాఘులిపించారు. అక్రమంగా నిర్మిస్తున్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం టిపిఓ సోమేష్ కుమార్ అక్రమంగా నిర్మిస్తున్న సెంట్రింగ్ ను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అక్రమ నిర్మాణాలను సహించే ప్రసక్తేలేదన్నారు. సర్కిల్ పరిధిలో పరిధిలో తీసుకున్నా అనుమతులు మేరకు మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని లేదంటే కూల్చివేతలు తప్పవని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను గుర్తించి నోటీసులు అందించి కూల్చి వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డెమోలేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నటి జమున జయంతి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సినీ నటి మాజీ పార్ల మెంట్ సభ్యురాలు జమున మరణించినవుడు ప్రభుత్వ లాంచనాలతో అంత్య క్రియలు జరుపక పోవడం సరికాదని రిటైర్డ్ ఐఏఎస్ కేవీ రమణా చారి ఆవేదన వ్యక్తం చేశారు.మహనీయులను ప్రభుత్వం మరువకూడదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.డాక్టర్.జమున 88వ జయ.తిని త్యాగరాయ గానసభలో నిర్వహించారు.పద్మ శ్రీ ఉమా మహేశ్వరి కి జమున జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు.ఓలేటి ;వంశీ;కళా క్రిష్ణ పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు కోట్లాది సంవత్సరాలుగా ఆధ్యాత్మికసంపదను అందించింది భారతదేశమే



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: ప్రపంచ దేశాలకు కోట్లాది సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సంపదను అంది స్తున్న దేశం మన భారత దేశ మని శ్రీకాళహస్తికి చెందిన హిందూ ధార్మిక సేవా సమితి, నైమిషారణ్య వ్యవస్థాపక పీఠాధిపతులు బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. శుక్రవారం ఆయన సికింద్రాబాద్ ఎస్పీ రోడ్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమాన్ లీల విలాసం ప్రవచనాన్ని వినిపించారు. ప్రవచనల్లో భాగంగా స్వామీజీ చెప్పిన హనుమాన్ లీలలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధ్యాత్మిక సంపదకు మూలాధారాలు దేవాలయాలు, మన గ్రంధాలు కాబట్టి దేవాలయాలను గ్రంథాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని, అలాగే ఆ గ్రంథాల ఔన్నత్యాన్ని ప్రజలకు చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రవచనకారులపై, స్వామీజీలపై ఉందన్నారు. ఆ బాధ్యతను గుర్తు ఎరిగి తెలంగాణ రాష్ట్రంలో 100 దేవాలయాల్లో ఈ ప్రవచన కార్యక్రమాన్ని చేపట్టినట్లు దీనికి తెలంగాణ దేవాదాయ శాఖ కూడా సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాస శర్మ, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ వంకమామిడి ప్రవీణ్ స్వామీజీని ఘనంగా సత్కరించారు.